

# సీక్రెట్

**శారదా పండరినాథ్**





ఆబస్సులో జనాన్నందర్నీ బయటకులాగి, వరసగా నించోబెట్టి, ప్రతి వ్యక్తికీ సీటు వచ్చేలా ఏర్పాటు చేస్తే, నాలుగు బస్సులు అవసర మౌతాయ్.

మూడు బస్సుల జనం ఒక్క బస్సులో ఎక్కేసారు.

బస్సులోపల వున్నవాళ్లకు ఊపిరాడుతుందో లేదోనని అనుమానంగా వుంది నాకు.

ఇంకొద్దిసేపు బస్ ఇలానే వుంటే, ఇంకా వచ్చేజనం బస్‌లో ఊపిరాడదని తెల్సి 'ఆక్సిజన్ సిలెండర్లు' తగిలించుకొని బస్సెక్కేస్తారేమో!?

పాపం- అలాంటివాళ్ల పరిస్థితి చూస్తే జాలేస్తుంది. ఆ బస్‌లోనే తనూ ప్రయాణం చేయాలి.

తనలానే, ఇంకా కొంత శేష ప్రయాణీకావళి డ్రయివర్, కండక్టర్ కొరకు కళ్లలో వత్తులేసుకుని ఎదురు చూస్తున్నది- క్రింద నిలబడి.

రద్దీగా వున్న ఆ బస్‌లోకి ఎలా వెళ్ళాలి- ఆ పద్మవ్యూహంలో కెళ్లినా, నించోనే స్థలం కొరకు పోరాడాలి- చెప్పులు గట్రా తెంచుకోవాలి-

ఇంతచేసినా 'సీటు' దొరుకుతుందనే ఆశ ఎడారిలో 'ఒయాసిస్' లాంటిదే! ఆ జనాన్ని చూస్తుంటే ప్రభుత్వం తలపెట్టిన 'కుటుంబ నియంత్రణ' పథకం తిరోగమిస్తున్నదా? అనే అనుమానం రాకమానదు.

'ప్రజాసేవయే మా కర్తవ్యం'- అంటే, మూడు బస్సుల జనాన్ని ఒక్క బస్‌లో ఎక్కించేసి, చిత్రవధ చేస్తూ, చిత్రాన్ని చూట్టమా?!

నల్గురైదుగురు జనం కాబోలు, పాపం పందేలుపడి మరీ అంత రద్దీలో బీడీలు వెల్గించి, పొగను 'రేసుగుర్రాల్లా' పోటీలుపడి వదిలేస్తూ బస్సులో మేఘాలు సృష్టిస్తున్నారు- అదే టైమ్‌లో 'సరదా సరదా సిగరెట్టు ఇది...' అనే పాటొకటి వినీ వినపడక అద్దం పగిలిన కిటికీలోంచి విన్పిస్తున్నది.

ఆ కిక్కిరిసిన జనంలోనే ఇంకా ఎన్ని అద్భుతాలు జరుగుతాయో!?- హే భగవాన్, యీ బస్సులోనే నేనూ వెళ్ళాలి- యీ బస్సు మిస్సయితే ఆఫీసు ఖాళీ.

బస్సు 'మిస్సుకాదు'- 'మిసెస్సే'- పాపం పిచ్చిది, కడుపులో జనాన్ని దాచేస్తుంది. మా ఆఫీసర్ 'పెద్దపులి'- గాండ్రించి మరీ గొడవ చేస్తాడు- అలాంటి పరిస్థితి రాకుండా ఆదుకో 'ఆర్టీసీ దేవతా'- అనుకుంటున్న అవధాన్ల మీదకు కిళ్లీవుమ్మి 'ఫౌంటెన్'లా చిమ్మింది- అద్దం, చువ్వలులేని కిటికీలోంచి- పద్ధ డిజైన్‌ని పరిశీలనగా చూస్తున్నాడు అవధాన్లు-

''ఎక్కడికోయ్! అవధాన్లు!''

సుందర్రావ్ పలకరింపుగా తెల్లని పళ్లను బయటేశాడు- ''నే వారం రోజుల్నించీ పళ్లను శుభ్రంగా బ్రష్ చేసుకుంటున్నానోచ్'' అన్నట్టుగా-

''ఆఫీస్‌కి'' అవధాన్లు అణచుకున్న కోపాన్ని ఇంకా అదిమేస్తూ అన్నాడు-

''అబ్బ ఏం బస్సులోనండీ- మనం పనిచేసే ఆఫీసులు ఈ ఊళ్లో వున్నా బావుండు- రోజుకి అరవై కిలోమీటర్లు ఈ బస్సుల్లో వెళ్ళాలంటే మాటలేంటండీ''- తను మామూలుగా వేసే నాలుగు సుత్తిల్లో కాస్తంత చిన్నది చూసి వేయటం మొదలెట్టాడు అవధాన్లకి, సుందర్రావ్-

వంద 'ఆస్ప్రోలు' ఒక్కసారి మింగినా తగ్గనంత తలనొప్పి వస్తున్నది అవధాన్లకి, ఆ సుత్తి భరించలేక-

''నే మునుపు 'హంటింగ్'కి వెళ్లినా భయపడ్లేదు- కానీ ఈ బస్సులో వెళ్లాలంటే భలే భయమేస్తుందండీ'' సుందర్రావ్ సుత్తి నెంబరు మారుస్తూ అన్నాడు-

అవధాన్లకి కోపం అవధులు దాటిపోతుంది- ఓ పక్క 'ఎలారా బాబూ! ఈ బస్సులో వెళ్లేది- అసలు వెళ్లగలనా? లేనా?' అన్న అనుమానం-

''ఈ ఆర్టీసీ బస్సుల్లో సీట్‌గా

**జనమంతా పోటీలు పడ్తూ హుటాహుటిన నెట్టుకుంటూ బస్సు దిగేరు- మళ్లీ లేటుగా దిగుతే బస్సులోలా, నేలమీద చోటు దొరకదేమోనని గామోసు- కొందరు కిటికీల్లోంచి తమకొచ్చిన విద్యలు ప్రదర్శిస్తూ దిగారు- బస్సు ఖాళీ అయి, బోసినోటి పాపాయిలా బోసిపోతూ వున్నది- 'బిలబిలమంటూ' దిగిన జనం 'గల గల' మంటోంది వేరే బస్సుకోసం-**

వెళ్లాలంటే ఎలా కుదురుతుంది చెప్పండీ? ఎలాగోలా 'అడ్జస్ట్' అయిపోవాలి''- పూర్వానుభవాల్ని సుత్తి బాదుడుతో శృతిమింపజేసాడు-

''సీటు దొరికితే బావుండు''- అనే స్వార్థపు కోరిక నాలో గ్రామఫోన్ రికార్డులా తిరుగుతున్నది- ప్రతిఒక్కడూ అలానే అనుకుంటాడు కాబోలు-

''ఈ బస్ వెళ్లంలేదు- అందరూ దిగండి- ఇంజన్ ట్రబుల్ ఇస్తున్నది''- ఇది మైక్ ఎనౌన్స్‌మెంట్ కాదు- ఎవరో 'రామబాణం'లా దూసుకొచ్చి, అందరి నిట్టూర్పులని మూట కట్టుకుంటున్నాడు-

''మరి మేమంతా ఎలా వెళ్లాలి''- గోడకు కొట్టిన బంతి రియాక్షన్‌తో తిరిగొచ్చినట్లుగా ఈ డైలాగు.

''ఇంకో బస్ వస్తుంది''- చావుకబురు చల్లగా చెప్పి వెళ్లిపోయాడా 'రామబాణం' కుర్రాడు-

ఆర్టీసీ పరీక్షలు రోజూ రుచి చూసే జనావళే కనుక, 'ఎప్పుడొస్తుంది? ఎలా వస్తుంది? అసలు ప్లాట్‌ఫాం మీదకు వస్తుందా?' అని ఎవరూ అడగలేదు- అదే మన ప్రజల గొప్పతనం, గొర్రెదాటుతనం- జనమంతా పోటీలు పడ్తూ హుటా హుటిన నెట్టుకుంటూ బస్సు దిగేరు- మళ్లీ లేటుగా దిగుతే బస్సులోలా, నేలమీద చోటు దొరకదేమోనని గామో సు- కొందరు కిటికీల్లోంచి తమకొచ్చిన విద్యలు ప్రదర్శిస్తూ దిగారు-

బస్సు ఖాళీ అయి, బోసినోటి పాపాయిలా బోసిపోతూ వున్నది- 'బిలబిలమంటూ' దిగిన జనం 'గల గల' మంటోంది వేరే బస్సుకోసం- పొద్దున్నే టిఫిన్ చేసి రానందువల్ల కాళ్లు సన్నగా లాగుతున్నాయ్- నిన్నటి ఐటమ్స్‌ని గర్వంగా ప్రదర్శించే ఆర్టీసీ కేంటీన్ వైపుకేసి.

''ఆరోగ్యం వెడగొట్టుకోకు''- అంతరాత్మ అంటంతో ఆగిపోయి, నిల బడ్లేక ఖాళీ అయిన బస్సులో కూర్చు న్నాను- అదీ ముందుసీట్లో-''ఈ బస్సు కదిలితే!''- జవాబులేని ప్రశ్న.

సుందర్రావ్ సుత్తి కొట్టటంలో కాస్త ఇంటర్వెల్ ఇస్తున్నాడు- బస్సులోకి నాతోపాటే వచ్చి కూర్చు న్నాడు- ఏవో 'ఆవకాయ కబుర్లు' చెప్తూ-

అలవాటు ప్రకారం డ్రైవర్ చిన్న జంప్‌చేసి లోపలకి ఎప్పుడు ఎక్కాడో తెలీదు- కండక్టర్ ఎప్పుడు 'బెల్' మోగించాడో తెలీదు. అసలా బెల్ కండక్టర్‌దేనా? లేక మామూలుగా కుర్రాళ్లు (పోకిరీ) మోగించే 'అప శృతి గంటా?'-

జనసమూహం మళ్లీ పునఃప్రవేశం చేసింది- ఆదరా బాదరాగా నెట్టుకుంటూ ఎక్కి-నాయన నోట్లోని 'లంగరు చుట్ట' జారి నా చేతిమీద మార్కు వేసింది- డిస్ట్రిక్ట్ బస్, పైగా రిజర్వేషన్స్ లేనిది- జనమా అనాగరికు లెక్కువ- ఏమీ అనలేకపోయా ఆ 'లంగరు చుట్టని'-

వుస్సూరుమంటూ- ప్రక్క సీట్లలోకి చూసే ను-వెనక్కి తిరిగి-

ఇంతకుముందు ఈ బస్ పోదు- దిగమని 'కంచు కంఠం' ఎనౌన్స్‌మెంట్ చేసిన ఆ రామ బాణం కుర్రాడు తన బృందం పదిమందితో సన్నగా నవ్వుతున్నాడు- హార్మణీ పెట్టెలా.



వెనక సీట్లలో కొంతమంది జనం రామ బాణం కుర్రాడి చేతిలో, ఐదు రూపాయల నోట్లను పెట్టటం నా కెమేరా లాంటి కళ్లు చూసేయి-

అప్పుడనిపించింది డబ్బు సంపాదించే మార్గాల్లో ఇదీ ఒకటన్నమాట-

ఆ నోట్లలోని సీక్రెట్ తెలుసుకున్నా- అయినా మనకెందుకనుకున్నా-

ఆ రామబాణం కుర్రాడు సీట్ల అమ్మకం కోసం వేసిన ఐడియాకు మనస్సులో మెచ్చుకున్నా-

నాకు దొరికింది సీటు, ఆ కుర్రాడికీ దొరికాయి నోట్లు.

ఆలోచిస్తూ కూర్చున్నా- కూర్చుని ఆలోచిస్తున్నా-

నే పన్జేసే ఆఫీసున్న ఊరు రావటంతో దిగేశా- ★





శక్తి గ్యాస్ సమర్పించు 'విష్ణు మహిమ' శుక్రవారం రాత్రి 8.30-9.00 వరకు మీ జెమినీ టీవీలో తప్పక చూడండి.

No.1

50 వ ఏట అడుగిడిన స్వతంత్ర్య భారతదేశం ఏటేటా మరింతశక్తిని పుంజుకుని ప్రవర్థిల్లాలని, శక్తి అభిలషిస్తుంది.

**తక్షణ శక్తి** : ● తక్షణమే కనెక్షన్లు ● తక్షణమే రీఫిళ్ళు ● ప్రభుత్వ ధరల్లోనే శాశ్వత కాలానికి రీఫిళ్ళు ● కేవలం రూ॥ 4,900/-లకే ఈ అవకాశం మీ సొంతం

**జనతా శక్తి** : కేవలం రూ. **1350/–** లకే శక్తి గ్యాస్ కనెక్షన్ పొందే అరుదైన అవకాశం.

**తక్షణ శక్తి, జనతా శక్తి** : స్వతంత్ర భారత్‌కు శక్తి నివాళులివే.

# కదలి రండి !
## భారత మాతకు శక్తినిద్దాం !!

SHAKTI GAS

**శ్రీ శక్తి యల్ పి జి లిమిటెడ్**

కార్పొరేట్ ఆఫీస్ : ఏవస్ ప్లాజా, బేగంపేట, హైదరాబాదు-16. ఫోన్స్ : 040 - 869416/17/18/19. ఫాక్స్ : 040 - 814411
రీజనల్ ఆఫీస్ : 24, II క్రాస్ రోడ్, గాంధీనగర్, బెంగుళూరు-9. ఫోన్ : 080-2265166. ఫ్యాక్స్ : 080-2205679.
జోనల్ ఆఫీస్ : 5/1B, దేవ అపార్ట్‌మెంట్స్, మొదటి మెయిన్ రోడ్, కస్తూర్బానగర్, అడయార్, చెన్నై-20
ఫోన్ : 044-4420970. ఫ్యాక్స్ : 4430678.

శక్తి స్వాతంత్ర్యం
**స్లోగన్ పోటీ**
ఆశ్చర్యపరచే బహుమతులు మీకోసం ఎదురు చూస్తున్నాయి. వివరాలకు శక్తి గ్యాస్ డీలర్ ను సంప్రదించండి

శక్తి స్వాతంత్రం
**గృహిణులకు కానుక**
12 కిలోల రీఫిల్‌పై రూ॥ 30/- తగ్గింపు.
15 కిలోల రీఫిల్‌పై రూ॥ 36-50 తగ్గింపు




PERCEPT/H/97

భారతదేశపు అతి పెద్ద ప్రైవేట్ యల్ పి జి కంపెని